17 వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,21 మార్చి 2024


# సి.విజల్ ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్సిసి బృందాలు క్షేత్రస్థాయిలో నిరంతరం విస్తృతంగా పర్యటించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సంబంధిత జిల్లా అధికారులు,సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లతో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్యతో కలిసి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిష్పక్షపాతంగా మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. నియోజక వర్గాలు వారీగా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి,అవి ఏ విధంగా పరిష్కరించారని అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్టులు నుండి ఎన్ని ఫిర్యాదులు వచ్చాయని అడిగి తెలుసు కున్నారు. అందిన పిర్యాదులపై తక్షణం విచారణ చేసి తీసుకున్న చర్యలపై పూర్తి స్థాయి నివేదికలు సమర్పించాలన్నారు. సి.విజలెన్స్ ద్వారా అందిన పిర్యాదులను పరిశీలించి, అందుకు సంబంధించి తీసుకున్న చర్యలను నివేదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి కానాల సంగీత్ మాధుర్,సంబంధిత జిల్లా అధికారులు,ఎలక్షన్ సూపర్డెంటు సి.హెచ్.దుర్గాప్రసాదు,ఎలక్షన్ డిప్యూటీ తశీల్దారు యం.సన్యాసి రావు,డిప్యూటీ తశీల్దార్లు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## 36,146 పోస్టర్లు,బ్యానర్లు,ఫోటోలు

# తొలగింపు

### - జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల కోడ్ వచ్చిన సందర్భంగా రాజకీయ ప్రకటనలకు సంబంధించి 36 వేల 146 పోస్టర్లు, బ్యానర్లు, ఫోటోలు, తదితరాలుతొలగించడం జరిగిందని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జిల్లాలోని7అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి పబ్లిక్ ఆస్తుల వద్ద ఉన్న సంబందించిన ఫోటోలతో కూడిన 1,445 వాల్ రైటింగ్లు, 8,336పోస్టర్లు, 8,319 బ్యానెర్లు, 3,488 హోర్డింగ్లు, జెండాలు వంటివి మొత్తం 21 వేల 581 తొలగించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రైవేట్ ప్రదేశాలలో ఉన్న 1,259 వాల్ రైటింగ్లు, 5,854 పోస్టర్లు, 4,875బ్యానెర్లు,2,570 హోర్డింగ్లు, జెండాలు వంటివి మొత్తం 14 వేల 558 తొలగించడం జరిగిందన్నారు.

# ఎమ్మెల్యే ఎలీజా దారెటు?

## టిడిపిలో చేరుతున్నారన్న మాజీ ఎమ్మెల్యే మురళి వ్యాఖ్యలతో సర్వత్రా చర్చ



**ఏలూరు,సూర్య బ్యూరో:** చింతలపూడి ఎమ్మెల్యే విఆర్ ఎలీజా పేరు మరోసారి వార్తల్లోకి వచ్చింది. ఆయనకు వైసిపి అధిష్టానం మరోసారి పోటీ చేసేందుకు సీటు నిరాకరించి, కంభం విజయరాజును నియమించడం , ఆయన ప్రచారం చేసుకుంటున్న సంగతి విధితమే. ఈ నేపథ్యంలో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ మంగళవారం రెండు మూడు రోజుల్లో ఎమ్మెల్యే ఎలిజా టిడిపిలో చేరతారని చేసిన వ్యాఖ్యలతో అటు చింతలపూడి నియోజకవర్గంలో, జిల్లాలో, ఇటు రాష్ట్రంలోని రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాన్ని ఎలిజా కూడా ఖండించకపోవడంతో దాదాపుగా ఆయన టిడిపిలో చేరాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇటీవల ఆయన నియోజకవర్గంలో మాట్లాడుతూ తాను ఇంకా ఎమ్మెల్యేనని, అధికారక కార్యక్రమాలలో తనను విస్మరించి కొత్తగా ఇన్చార్జి గా నియమించిన కంభం విజయ రాజును ప్రోత్సహించి, ఆయనతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయిస్తున్నారని అన్నారు. తాను ఇంకెంతకాలం అవమానాలు భరించాలని వైయస్సార్సీపి అధిష్టానాన్ని ప్రశ్నించారు. ఈ విషయంలో వైసిపి అధి నాయకత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ఇక తన దారి తాను చూసుకోవాలనే నిర్ణయానికి ఆయన వచ్చినట్లు తెలుస్తోంది. కానీ ఆయన టిడిపిలో ఆయన చేరే విషయంలో ఇప్పటికే కొంత జాప్యం జరిగినట్టుగా పలువురు భావిస్తున్నారు. ఇప్పుడు టిడిపిలో చేరిన సీటు ఎక్కడ లభిస్తుందనే చర్చ కూడా అటు వైసీపీలో, ఇటు టిడిపిలో జరుగుతోంది. అయితే దాదాపుగా గత ఐదేళ్లుగా కూడా ఎంపీ వర్గంతో బాహాటంగానే విభేదాలు వ్యక్తమైన నేపథ్యంలో , పార్టీ చింతలపూడి సీటు మళ్లీ ఇవ్వకుండా పక్కన పెట్టడం, పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించకపోవడంతో అవమానంగా భావిస్తున్న ఎలీజా వైసిపి లో కొనసాగలేని పరిస్థితి ఉన్నదని భావించి , పార్టీ మారడమే తన ముందున్న మార్గమనిభావించి, వైసీపీని వీడి, టిడిపిలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ సమావేశంలోనే ప్రకటించడంతో అక్కడున్న అభ్యర్థి సొంగ రోషన్ కుమార్ తో సహా అందరూ చర్చించుకోవడం జరిగింది. ఏది ఏమైనా ఎలీజా మురళి వ్యాఖ్యలను ఖండించకపోవడంతో దాదాపుగా టిడిపిలోకి వెళ్లడం తథ్యమని ఆ పార్టీలో నాయకులు కూడా భావిస్తున్నట్టు తెలిసింది.




## 9 మంది ఉణుదుర్రు గ్రామ వాలంటీర్లు

# తొలగింపు

### - జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్

**భీమవరం,మేజర్‌న్యూస్:** ఉండి మండలం ఉణుదుర్రు గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న గ్రామవాలంటీర్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు అభియోగములు రుజువు కావడంతో సార్వత్రిక ఎన్నికల నియమావళి ఉల్లంఘన క్రింద 9 మంది వాలంటీర్లను తొలగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై జిల్లావ్యాప్తంగా పనిచేయుచున్న వాలంటీర్లకు సంబంధిత మండల అధికారులు పలు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వాలంటీర్లు రాజకీయ పార్టీల సభలు, సమావేశములు,ఎన్నికల ప్రచారంలో పాల్గొన కూడదని తెలియజేయడం జరిగిందన్నారు. అయినప్పటికి ఉండి మండలం ఉణుదుర్రు గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న గ్రామ వాలంటీర్లు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నట్లుగా ఫోటోలతో సహా రుజువు కావడంతో విచారణ అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి తొలగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.

## ఏలూరు బిజెపి ఎంపి సీటు గారపాటి చౌదరికి ఇవ్వాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఏలూరు పార్లమెంట్ సీటుభారతీ యజనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయల ప్రకారం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తపన ఫౌండేషన్ అధినేత,జిల్లా వ్యాప్తంగా అందరికీ తెలిసిన వ్యక్తి, స్థానికులు గారపాటి సీతా రామాంజనేయ చౌదరికి కేటాయించాలని లింగపాలెం మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. విద్యావంతుడు,దేశం కోసం ధర్మం కోసం,ఉన్నత ఉద్యోగాన్ని వదిలి గత 16 సంవత్సరాలుగా తపన ఫౌండేషన్ ద్వారా వాటర్ ట్యాంకులు, ఎంతో మంది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, యువతకి క్రికెట్ కిట్లు,వాలీబాల్ కిట్లు,రోడ్లు,చాలా మంది పేదలకు ఆర్థిక సహాయం,మహిళలకుకుట్టుశిక్షణ ఇవ్వడం,యవతకు సెల్ ఫోన్‌లు,అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం చేసిఅదుకున్ననాయకుడుగారపాటిఅని అన్నారు.రామాలయాలు,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలకు ఆర్థిక సాయం వంటి ఎన్నో సేవలు చేసిన గారపాటి ఎంపి అభ్యర్థిగా బిజెపి అదిష్టానం ప్రకటించాలని,ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ కోరారు.

## శ్రీ కోదండ రామాలయంలో స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట



**దెందులూరు,మేజర్‌న్యూస్ :** దెందులూరు మండలంలోని సోమవారప్పాడు గ్రామంలో శ్రీ కోదండ రామాలయం ఆలయంలో స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట అత్యంత వైభవంగా భక్తుల సమక్షంలో వేదమంత్రాలతో జరిగింది. భక్తులు వేలాదిగా పాల్గొని తీర్థప్రసాదాలు గైకొన్నారు. శాసనసభ్యులు అబ్బయ్య చౌదరి,ఏలూరు పార్లమెంటు వైఎస్ఆర్సిపి అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్,పలువురు భక్తులు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **విగ్రహ ప్రతిష్ట అనంతరం భారీ ఎత్తున అన్న సమారాధన జరిగింది.**

## ఉండి నియోజకవర్గంలో ప్రత్యేక అనుబంధం

### -మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ



**కాళ్ళ,మేజర్‌న్యూస్:**ఉండి నియోజకవర్గంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని మాజీఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు(కలవపూడి శివ) అన్నారు. కాళ్ళ మండలం పెదఅమీరంలోని ఆధినాథ్ జైన్ భగవాన్ దేవాలయంలో కుటుంబ సమేతంగా పూజలు జరిపి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బుధవారం ప్రచారం ప్రారంభించారు. ఈసందర్భంగా పార్టీలకు అతీతంగా మహిళలు, పురుషులు ఆయనకు పూలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడి పని చేశానన్నారు. నియోజకవర్గ ప్రజల నుంచి నాకు అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. 2019లో అధిష్టానం నిర్ణయం మేరకు నరసాపురం ఎంపీగా పోటీ చేయాల్సి వచ్చిందని, మరలా ఉండి నియోజకవర్గ నుంచి పోటీ చేస్తానని అధిష్టానానికి తెలిపినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు ఒక్క మాట కూడా చెప్పకుండా ఉండి నియోజకవర్గం సీటు రామరాజుకు కేటాయించారని నాకు ఆ విషయం చాలా బాధ కలిగించిందన్నారు. ఉండి ప్రజల నిర్ణయం మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాననిస్పష్టం చేసారు.ఈకార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ట్రోలింగ్‌లను తీవ్రంగా పరిగణిస్తాం

## -జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సోషల్ మీడియాలో ట్రోలింగ్ లను తీవ్రంగా పరిగణిస్తామని పశ్చిమగోదావరి జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ఆమె మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోఉన్న నేపద్యంలో ఆన్‌లైన్ వేధింపులు,సోషల్ మీడియా ట్రోలింగ్లు,సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని ,అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసు కుంటాం అని ఆమె హెచ్చరించారు. వాట్సప్, ఫేస్ బుక్ గ్రూపుల్లో అడ్మిన్ బాధ్యత వహించాలని, గ్రూపులో యాడ్ చేసే ప్రతి సభ్యుడు అడ్మిన్‌కి తెలిసి ఉండాలన్నారు.
అసభ్యకర, రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్న వారిని ఐ.పీ అడ్రస్ ద్వారా గుర్తించి కేసు నమోదు చేస్తామని,సైబర్ షీట్లను తెరిచి దర్యాప్తుముమ్మరం చేసి,చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి హెచ్చరించారు.

# ప్రజాగళం సభలో భద్రతా వైఫల్యంపై విచారణ

## -మాజీ మంత్రి,ఆచంట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పితాని



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరిపేట బొప్పుడి ప్రజాగళం సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నాతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ కోరారు. బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దుర్మార్గమని అన్నారు. ఎన్నికలు కోడ్ అమలులో ఉండగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా జగన్‌రెడ్డి తాబేదారుల వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ,టీడీపీ, జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతోనభవిష్యత్ అన్నట్టువిజయవంతమైందనీచెప్పారు.3పార్టీలకార్యకర్తలు, అభిమానులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారన్నారు.ట్రాఫిక్ జామ్ వల్ల వేలాదిమంది సభకు రాలేకపోయారు. ఏపీ ప్రభుత్వం పై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరిపేట సభ ద్వారా తెలుస్తోందని,ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని పితాని అన్నారు.

# యువతలో రాజకీయ చైతన్యం రావాలి

## -దెందులూరు కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** విద్యా,ఉద్యోగ అంశాలతో పాటు సమకాలీన రాజకీయ పరిస్థితులపై కూడా యువతలో చైతన్యం కలిగి ఉండాలని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి,జనసేన,బిజెపి కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదపాడు మండలం వట్లూరు గ్రామానికి చెందిన సంజయ్ బాబీ ఆధ్వర్యంలో దాదాపు 50మంది యువత బుధవారం ఉదయం దుగ్గిరాలలోని నియోజకవర్గ కార్యాలయానికి చేరుకుని చింతమనేని ప్రభాకర్ నాయకత్వంలో తెలుగుపార్టీలో చేరారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ప్రతి ఒక్కరిని పేరు పేరునా పలకరిస్తూ అభినందించారు. రాబోయే ఎన్నికల్లో దెందులూరు నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలుపు జెండా ఎగుర వేయడంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక చొరవ చూపాలని చింతమనేని ప్రభాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పెదపాడు మండల అధ్యక్షులు లావేటి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జి ముళ్ళపూడి సాంబశివరావు, నూతలపాటి నవీన్, యాధాన దయాకర్, భీమరాజు, ప్రభుదాస్, పెదవేగి, దెందులూరు మండల పార్టీల అధ్యక్షులు బొప్పన సుధా,మాగంటి నారాయణ ప్రసాద్(మిల్లు బాబు),సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ,ఉప్పలపాటి రామ్ ప్రసాద్,సహా పలువురు నియోజక తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు రసీదు తీసుకోవాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి ఒక్కవినియోగదారుడు వస్తు,సేవలను కొనుగోలు చేసేటప్పుడు రసీదు తీసుకోవాలని,తమ హక్కులను,బాధ్యతలను గుర్తించాలని అన్నారు. అనంతరం అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం.రాంబాబు మాట్లాడుతూ వివిధ రకాల వినియోగదారుల ఫోరాలు అవి వినియోగదారులకు కల్పించే రక్షణలను గూర్చి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు ఎస్ పరమేశ ,టీవీఎస్ పద్మావతి,ఎం కృష్ణ చైతన్య,పిఆర్ కావ్య శ్రీ,టివి దుర్గాప్రసాద్, ఎస్ సుశ్యలత,ఎన్ కరుణలత పాల్గొన్నారు.

## ఘనంగా సీతా రాముల విగ్రహ ప్రతిష్ట



**కలిదిండి,మేజర్‌న్యూస్ :** శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు శాసన మండలి సభ్యులు జయ మంగళ వెంకటరమణ బుధవారం కలిసి కలిదిండి మండలం భాస్కరరావుపేట గ్రామంలోశ్రీ రామాలయం నందు శ్రీ హనుమాత్ సీతారామ లక్ష్మణ శిలా విగ్రహ,ఆలయ శిఖర, శిలా ధ్వజా స్తంభం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని సీతారాముల వారిని దర్శించి వారి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో కొల్లాటి సత్యనారాయణ, సర్పంచ్ గద్దె ఆనంద్ కుమార్, సంతోషపురం సర్పంచ్ ద్రోణాద్రి నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెలాఖరు వరకు ఓటు నమోదుకు అవకాశం




**నరసాపురం,మేజర్‌న్యూస్:** ఈ నెలాఖరు వరకు ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉన్నట్లు డిప్యూటీ తాసిల్దార్ నిర్మల జ్యోతి తెలిపారు. బుధవారంస్థానిక శ్రీ వై. యన్. కళాశాల లో నెహ్రూ యువజన కేంద్ర0, విలువైన ఓటు పై అవగాహనా కార్యక్రమాన్ని" (ఇంటెన్సివ్ వోట్ అవరేనేస్స్ ప్రోగ్రాం) నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డిప్యూటీ తశీల్దార్ యన్. నిర్మలా జ్యోతి విచ్చేసి మాట్లాడారు. ఓటును ఇప్పటి వరకు నమోదు చేసుకోని వారు నేరుగాగాని,ఎప్ ద్వారాగానిఓటును నమోదు చేసుకోవొచ్చును అని చెప్పారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. జి.యస్.వి.యస్. సాయిబాబా మాట్లాడుతూ ఓటు పై అవగాహనా కార్యక్రమాల వలన వచ్చే ఎన్నికలలో విద్యార్థిని విద్యార్థులు విజ్ఞతతో తమ ఓటును వినియోగించు కోవాలి అని అన్నారు. కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామ కృష్ణ, మాట్లాడుతూ ఓటు వెయ్యడాన్ని విద్యార్థిని విద్యార్థులు తమ బాధ్యతగా భావించి,ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.వైస్ ప్రిన్సిపల్ బి.వెంకటరత్నం, యన్.యస్.యస్.ప్రోగ్రాం ఆఫీసర్ యస్.యాకోబ్, నెహ్రూ యువజన కేంద్ర0 వాలంటీర్ కోసూరిరాజేష్,బి.కామ్‌విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను వినియోగించుకోవాలని ఆఫ్రో సంస్థ కో-ఆర్డినేటర్ నాగరాజు తెలిపారు. వల్లంపట్ల పంచాయతీ లోని తిరుపతిపాడు గ్రామంలో మేండలీజ్ కంపెనీ సహకారంతో ఆఫ్రో సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు గుడ్ సమారిటిన్ కేన్సర్ హాస్పిటల్ వైద్య బృందంచే ఉచిత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు.
ఈ వైద్య శిబిరంలో వినీల్, చందు వైద్య బృందం 200మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫ్రో సంస్థ సిబ్బంది రాజేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# 23వ వార్డులో జనంలోకి జనసేన



**నరసాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలోని 23వవార్డులో జనంలోకి జనసేన కార్యక్రమంబుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొనిఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో చినిమిల్లి సత్యనారాయణ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, గంటా కృష్ణ, గణేశ్న శ్రీరామ్, పోలిశెట్టి సాంబ, వలవల ఠాగూర్, వలవల సావిత్రి, పోలిశెట్టి నళిని, బొమ్మిడి సూర్యకుమారి, కొప్పాడి కృష్ణవేణి, బెల్లంకొండ నాయుడు, తోట నాని, ఒడుగు ఏసుబాబు, దాసరి చిన్నబాబు, గ్రంధి నాని, మైల శివకుమార్, గాది ఆదిబాబు, గన్నాబత్తుల ప్రసాద్, అడ్డాల శ్రీనివాస్, పెనిమేని హనుమంత్, దేవరపు చిన్న కాశీ, పరికెల మనోజ్, పరికేల ముకేష్, దేవి శ్రీరామ్, మోటూరి వెంకటేష్, చెన్నంశెట్టి సురేష్ నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ జలలింగేశ్వర స్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలి

-ఎమ్మెల్యే దూలం - ఎమ్మెల్సీ జయమంగళ



**కైకలూరు,మేజర్ న్యూస్:** శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు,శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ కలిసి కైకలూరు మండలం గోనెపాడు గ్రామంలో రామాలయం శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ జలలింగేశ్వర సహిత జీవధ్వజ ప్రతిష్ట, మహా కుంబాభిషేక మహోత్సవమునకు కార్యక్రమంలో పాల్గొని శ్రీ జలలింగేశ్వర స్వామి వారిని దర్శించి స్వామి వారి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆశీంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, సర్పంచ్ బత్తిన శ్రీకాంత్ , నంగెడ శివ, కైకలూరు పిఏసియస్ అధ్యక్షులు పంజా రాంబాబు, ఆటపాక ఉప సర్పంచ్ బావిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన డిప్యూటీ సీఎం : కొట్టు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ బుధవారం పలువురిని పరామర్శించారు. ఇటీవల కాలంలో పరమపదించిన వారి కుటుంబాలను కలిసి ఓదార్చారు. ముందుగా పట్టణంలోని వాసవి ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ చలంచర్ల సుబ్బారావు ఇంటికి వెళ్లారు. ఇటీవల సుబ్బారావు సతీమణి సాయి నవ భారతి కన్ను మూశారు. దీంతో సుబ్బారావును మంత్రి కొట్టు పరామర్శించారు. ఆమె చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం పెంటపాడు లోని ఎంపీపీ దాసరి హైమావతి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల హైమావతి మరిది దాసరి సూర్య ప్రభాకర్ మృతి చెందారు. దీంతో ఆ కుటుంబాన్ని మంత్రి కొట్టు పరామర్శించారు. తదనంతరం పెంటపాడు లోనే ఆ గ్రామ మాజీ సర్పంచ్ నల్లిమిల్లి చిన్న వెంకటరెడ్డి సతీమణి అన్నపూర్ణ ఇటీవల కన్ను మూయడంతో మంత్రి కొట్టు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సంతాపం ప్రకటించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మంత్రి వెంట ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, వైసిపి నాయకులు కొట్టు విశాల్ ఉన్నారు. ఈ కార్యక్రమాలలో పెంటపాడు ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, పెంటపాడు మండలం యూత్ ప్రెసిడెంట్ కొవ్వూరి విజయభాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ రెడ్డి సూరిబాబు, వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ మేడపాటి చెల్లారెడ్డి, నల్లిమిల్లి అంజిరెడ్డి, కొట్టు విశాల్, దేవాబత్తుల బాబి, పాల్గొన్నారు.

# ఫైబర్ నెట్ నెట్‌వర్క్‌లోని అన్ని బాక్స్‌లు సస్పెన్షన్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ విభాగం నెట్‌వర్క్‌లోని అన్ని బాక్సులు సస్పెండ్ చేసినట్లు ఎండి ఎం.మధుసూదన రెడ్డి తెలిపారు.
ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ విషయాన్ని సంబంధిత ఎల్‌ఎంఓలు,ఎంఎస్ఓలు,కస్టమర్‌లకు తెలియజేయడంతోపాటు, ఇమేజ్ వెర్షన్ అప్‌గ్రేడేషన్ సాంకేతికసమస్యను పరిష్కరించడంలో వారి సహకారాన్ని కోరినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ మోడల్ ప్రవర్తనా నియమావళిని అనుసరించడానికి ,సమస్యను పరిష్కరించడానికి యుద్ధ ప్రాతిపదికన పని చేస్తున్న ఏపీ ఎస్ఎఫ్ఎల్ సాంకేతిక బృందం తదుపరి 48 గంటల్లో అప్‌గ్రేడేషన్ కార్యకలాపాలను పూర్తి చేయడం జరుగుతుందని ఎండి తెలిపారు.

# వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

-టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ విమర్శించారు. బుధవారం స్థానిక 3డవ డివిజన్‌లో టిడిపి ఏలూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ అవినీతి,దోపిడిలో వైసిపి నేతలు పోటీపడ్డారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వైసిపి ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ తామే ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకుంటుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బోను లోకేష్,చింతా మల్లేశ్వరి,గుంటూరు విజయలక్ష్మి,పాల్గొన్నారు.

# ఏలూరులో సాయుధ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి,ఏలూరు డిఎస్పి ఈ శ్రీనివాసులు ఆదేశాలపై ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు,ఎస్సై మదీనా భాష,సిబ్బందితో కలిసి ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న తంగెళ్లమూడి,చోడిదిబ్బ,కొత్తపేట ఏరియాలలో ఉన్న సమస్యాత్మక,అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ ఏరియాలలో సాయుధ పోలీస్‌లతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు ఎలక్షన్ కమిషన్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్‌ను అమలులోకి తీసుకొచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలను పాటిస్తూ ఉండాలని,మతపరమైన అంశాలలో రాజకీయ ప్రసంగాలు ఉండరాదని,ప్రజలు వారికి నచ్చిన రాజకీయ పార్టీపై అభిమానంతో ఎదుట పార్టీని విమర్శించరాదు అని అన్నారు.
ఎన్నికల నిబంధనలను అనుసరించి ప్రయాణ సమయాలలో 50 వేల రూపాయల కంటే ఎక్కువ నగదు కలిగి ఉంటే దానికి సంబంధించిన డాక్యుమెంట్లను కలిగి ఉండాలని సూచించారు.

# ఎథికల్ ఓటింగ్ జరగాలి

- పోలింగ్ శాతం పెరగాలి




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎన్నికల్లో అక్రమాలకు అడ్డు కట్ట వేసేందుకు సి..విజిల్.. యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో యాప్ ఆడియో, వీడియో, ఫొటోల ద్వారా ఫిర్యాదుచేసే వెసులు బాటు ఉందని స్వీప్ నోడల్ అధికారి,డిపిఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ పేర్కొన్నారు. ఫిర్యాదుచేసిన 5 నిమిషాల్లోనే స్పందన 100 నిమిషాల్లోనే చర్యలు ఉంటయన్నారు. ఎథికల్ ఓటింగ్ జరగాలని స్వీప్ కార్యక్రమాలలో భాగంగా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని,జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో ఏలూరు జిల్లా యంత్రాంగం పని చేస్తోందని అన్నారు.

# కాకాని బాబుకు జన్మదిన శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్ న్యూస్.** శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ఫౌండర్ ట్రస్టీ , కాకాని ఫౌండేషన్ చైర్మన్,బాపులపాడు గ్రామాన్ని అభివృద్ధిలో నిలిపిన పేద ప్రజల ఆశాజ్యోతి కాకాని బాబు జన్మదినం సందర్భంగా పలువురు అభినందించారు. గన్నవరం ఎమ్మెల్యే వంశీ మోహన్, దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరీ, దెందులూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పన కనక దుర్గా ప్రసాద్,జన సేన నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు తదితరులు బాబును సన్మానించారు.

# ఆక్వా రైతులు సంఘటితం కావాలి

గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు,అధ్యక్షులు




**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** జై భారత్ క్షీరారామా ఆక్వా రైతు సంఘం ఆధ్వర్యంలో.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా రైతు సంఘ సర్వసభ్య సమావేశం పాలకొల్లు మండలం చందపర్రు గ్రామంలో స్థానిక త్రిబుల్ ఎస్ కళ్యాణ మండపంలో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో సంఘ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ ఆక్వా రైతుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఆక్వా రైతులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడం విచారకరమన్నారు. ఆక్వా రైతులు సమైక్యంగా లేకపోతే భవిష్యత్తులో తీవ్ర నష్టం ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. ఆక్వా రైతులంతా సమైక్యంగా ఉండి హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమ సంఘానికి,రాజకీయాలతో.. రాజకీయ నాయకులతో పనిలేదన్నారు. రాజకీయాలకు అతీతంగా జైభారత్ క్షీరారామ ఆక్వా రైతు సంఘం పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జై భారత్ క్షీరారామ ఆక్వా రైతు సంఘం కార్యదర్శి బోనం వెంకట నరసయ్య (చిన్న బాబు) రుద్రరాజు సత్యన్నారాయణ రాజు, జాన్ రాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, సజ్జ బుజ్జి, మేడిది జాన్ రాజు,ఆక్వా రైతు సంఘం ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు ప్రతినిధులు, ఆక్వా రైతులు పాల్గొన్నారు.

# నూతన రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం కవగుంట గ్రామంలో శ్రీసీతారామాలయం నూతన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నంకు చెందిన అర్చకులు లక్ష్మణ స్వామి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడానికి ముందుగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు, హోమములను నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, భక్తుల ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బెనర్జీ రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకమ్మ తల్లి ఆలయానికి శంకుస్థాపన



**మండవల్లి, మేజర్ న్యూస్:–** మండవల్లి మండలం కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ బుధవారం పెనుమాకలంకలో నూతనంగా నిర్మించబోతున్న శ్రీ పద్దాల వెంకమ్మ తల్లి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీసులు గ్రామస్తులు అందరిపై ఉండాలని ఆశీంచారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సభ్యులు ముంగర విజయ నిర్మల,ఏఏంసి చైర్మన్ చేబోయిన వీర్రాజు, రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, సర్పంచ్ ముంగర నాగరాజు, గంగుల,ముంగర మల్లికార్జున్, వెంకటేశ్వరరావు ,గ్రామ పెద్దలుపాల్గొన్నారు.

# బాలలందరినీ అభివృద్ధి పథంలో తీసుకొచ్చే బాధ్యత తల్లి,తండ్రులదే



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** బాలాజీ నగర్, చాటపర్రు రోడ్డు, ఏలూరు నందు సొసైటీ ఆఫ్ హోలీ స్టిక్ ఇన్స్టిటివ్ ఫర్ ట్రాన్స్ఫర్మేషన్ జాయ్ ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ సభ్యులకు,బాల బాలికలకు, బాలల చట్టాలు,బాలల హక్కులపై అవగాహనసదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్ సూర్య చక్రవేణి మాట్లాడుతూ బాలలను పెంచే విధానంలో వారి ప్రవర్తన పట్ల ప్రతిఒక్కరుకూడాబాధ్యత తీసుకోవాలని,బాలల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను, విద్య పట్ల ఉన్నటువంటి ఆసక్తిని ప్రోత్సహించడం ద్వారా బాలలందరినీ అభివృద్ధి పథంలో తీసుకు రావడంలో తల్లి పాత్ర,తండ్రి బాధ్యత అని తెలియజేశారు. బాలల హక్కులు బాల్య వివాహ నిర్మూలన నిరోధక చట్టం,లైంగిక వేధింపుల సంరక్షణ చట్టం,చైల్డ్ హెల్ప్ లైన్ సేవలు కార్మికుల నిరోధక చట్టం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ హెరాల్డ్ బాబు,జాయ్ ఫర్ చిల్డ్రన్ హోమ్ డైరెక్ట్ కే లీలా మనోహర్, ఇన్స్టిట్యూషనల్ కేర్ ఆఫీసర్ సిహెచ్ శ్రీకాంత్,బాలల సంరక్షణ కార్యాలయం హౌటుచ్ వర్కర్ వైవి రాజు,కమ్యూనిటీ సభ్యులు బాలబాలికలు 45 మంది పాలొన్నారు.

# రాష్ట్రాభివృద్దిలో భాగం పంచుకోండి

- మాజీ ఎమ్మెల్యే,జనసేన అభ్యర్థి రామాంజనేయులు



**భీమవరం,మేజర్‌న్యూస్:** రాబోయే ఎన్నికల్లో తమ కూటమిని గెలిపించి రాష్ట్రాభివృద్దిలో భాగం పంచుకోవాలని భీమవరం అసెంబ్లీ జనసేన అభ్యర్ధి పులపర్తి రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు. బుధవారం 36వ వార్డులో పలువురు జనసేనలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే తరాల భవిష్యత్తుకు తమ కూటమి బంగారు బాటలు వేస్తుందని హామీ ఇచ్చారు. ఉదయం పార్టీ కార్యాలయంలో పలు వర్గాల ప్రజలు జనసేన పార్టీలో చేరారు. ఆయా కార్యక్రమల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన అద్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, పిఎసి సభ్యులు కనకరాజు సూరి, నాయకులు బండి రమేష్, గాదిరాజు గంగతాతరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం మండలంలోని అమ్మపాలెం గ్రామం నుంచి లక్కవరం పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వైసీపీ బహిరంగ సభ వరకు వైసీపీ నాయకులు ,కార్యకర్తలు బుధవారం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. వైసీపీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయ రాజు వాహన ర్యాలీ లో పాల్గొని దారి పొడవునా ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. అనంతరం లక్కవరం బస్టాండ్ సెంటర్లో ఉన్న ఆంజనేయస్వామి దర్శించుకున్నారు.వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకును విజయరాజు కట్ చేశారు. లక్కవరంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని విజయరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌ను ప్రజలంతా ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. చింతలపూడి ఎమ్మెల్యే గా తనకు,ఏలూరు ఎంపీగా కారుమూరి సునీల్ కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోల్నాటి బాబ్జి, నాయకులు గురజాల పార్థసారథి, మళ్ళిడి బాబీ,ముప్పిడి శ్రీనివాసరావు,ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాలపై జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర,జంగారెడ్డిగూడెం సీఐ రాజేష్,ఎస్ఐ జ్యోతిబాసు జంగారెడ్డిగూడెం పరిధిలో ఉన్న శ్రీనివాసపురం,మైసన్నగూడెం గ్రామాలలో 70 మంది సాయిధ దళాలు,పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాలపై ఎన్నికల నియమ నిబంధనలు అమల్లోకి వచ్చినట్లు,ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలని,రాజకీయ పార్టీల సంబంధించిన వారు వారి పార్టీపై అభిమానంతో ఎదుట పార్టీని విమర్శించరాదని, ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయముగా పక్షపాతం లేకుండా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందని, ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ప్రలోభాలకు గురి చేయరాదని అని అన్నారు.

# ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించండి

-టిడిపి, జనసేన,
బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రజలకు సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని టిడిపి, జనసేన, బిజెపి కూటమిల ఉమ్మడి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక బడేటి క్యాంపు కార్యాలయంలో నగరంలోని 11వ డివిజన్ దక్షిణపువిధికి చెందిన ఏలూరు నియోజకవర్గ వైసిపీ సోషల్ మీడియా ఇంచార్జ్,ఆర్ఆర్ పేట శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గ సభ్యులు చోడే కిట్టు, టిడిపి 11 వడివిజన్ ఇంచార్జ్ చోడే బాలు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. కిట్టుకు బడేటి చంటి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న విధ్వంసకర పాలన నుంచి మరికొద్ది రోజుల్లోనే ప్రజలకు విముక్తి కలుగుతుందని చెప్పారు.

# సాయినాథునికి మకర తోరణం అందించిన నాయుడు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక గడ్డిబజార్ అయ్యప్ప స్వామి ఆలయంలో వేంచేసియున్న సాయినాథునికి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ భూపతి నరేష్ దంపతుల ఆర్థికసాయంతో తయారుచేయించిన మకర తోరణం, సింహాసనం, కలశాలను కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా బుధవారం బహూకరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావంతో ఉండాలని అన్నారు. ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న భూపతి నరేష్ దంపతులను అభినందించారు.